(2010) 2 S.C.R. 109

పూనమ్ చంద్ జైన్ మరియు ఇంకొకరు

వర్సెస్

ఫజ్లు

(క్రిమినల్ అప్పీలు నెం.203/2010)

28 జనవరి, 2010

(న్యాయమూర్తులు జి.ఎస్.సింఘ్వి మరియు అశోక్ కుమార్ గంగూలీ)

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973, సెక్షన్ 203–యోగ్యత ఆధారంగా మొదటి ఫిర్యాదు కొట్టివేయబడినది–మొదటి ఫిర్యాదును కొట్టివేసిన నిజం తెలుపకుండా, అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదు దాఖలు చేశారు–నిర్వహణ యోగ్యత–**నిర్ణయం:** అరుదైన సందర్భాలలో మాత్రమే, అవే వాస్తవాలపై రెండవ ఫిర్యాదు స్వీకరించుటకు సెక్షన్ 203 క్రింద కొట్టివేసిన ఒక ఉత్తర్వు నిరోధం కాదు–వాస్తవాలపై రెండు ఫిర్యాదుల మూలసారం ఒక్కటే–రెండవ ఫిర్యాదు అరుదైన పరిస్థితుల క్రింద కవర్ కాలేదు–అంశాన్ని ఆ దృష్టితో చూడగా ఆ రెండవ ఫిర్యాదు నిర్వహణ యోగ్యత లేనిది.

ప్రస్తుత అప్పీలులో పరిగణించుటకు ఉత్పన్నమయిన ప్రశ్న ఏదంటే, ఫిర్యాదును కొట్టివేసిన ఒక ఉత్తర్వు అంతిమమైనప్పుడు, మొదటి ఫిర్యాదు దాఖలు చేసినట్లు లేదా అది కొట్టివేయబడిన వాస్తవం అందులో తెలుపకుండా ఫిర్యాదుదారు ఇంచుమించు అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదు దాఖలు చేయవచ్చునా.

అప్పీలు అనుమతిస్తూ, న్యాయస్థానం–

**నిర్ణయం:** అరుదైన సందర్భాలలో మాత్రమే, అవే వాస్తవాలపై రెండవ ఫిర్యాదు స్వీకరించుటకు సెక్షన్ 203 క్రింద కొట్టివేసిన ఒక ఉత్తర్వు నిరోధం కాదు. ఆ అరుదైన సందర్భాలు (ఎ) పూర్తి రికార్డు లేకుండా ఇదివరకటి ఉత్తర్వు జారీ చేసినప్పుడు, లేదా (బి) ఫిర్యాదు స్వభావాన్ని తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు (సి) లేదా జారీ చేయబడిన ఉత్తర్వు అర్థం లేనిది, అన్యాయమైనది లేదా మూర్ఖమైనది లేదా (డి) తగినంత శ్రద్ధ, చూపినా గత విచారణలో రికార్డులోకి తేని కొత్త వాస్తవాలు, కావచ్చు. ప్రస్తుత కేసులో, వాటి యోగ్యతలపై కొట్టివేయబడిన ఇంచుమించు మొదటి ఫిర్యాదులో లేవనెత్తిన వాస్తవాల పైననే రెండవ ఫిర్యాదు ఉంది. రెండు ఫిర్యాదుల మూలసారం ఒక్కటే. మొదటి ఫిర్యాదులో తెలుపనివి మరియు గణనీయంగా కొత్తది ఏదీ రెండవ ఫిర్యాదులో తెలుపబడలేదు. తగినంత శ్రద్ధ కనబరచినప్పటికీ, రెండవ ఫిర్యాదులో ఆరోపించబడిన వాస్తవాలు, మొదటి ఫిర్యాదులో లేనివి అని

చెప్పు కేసు లేదు. నిజానికి రెండు ఫిర్యాదులలోని వాస్తవాలు ఇంచుమించు ఒక్కటే అయినప్పుడు అటువంటి కేసు చేయలేనిది. అందువల్ల రెండవ ఫిర్యాదు అరుదైన సందర్భాలలో కవర్ కాలేదు. అంశాన్ని ఈ దృష్టితో చూడగా, ఈ కేసు వాస్తవాల దృష్ట్యా రెండవ ఫిర్యాదు ఆమోదించగూడనిది. దురదృష్టవశాత్తు, ప్రతివాది రివిజన్ పిటిషన్ను అనుమతించునప్పుడు చట్ట స్థితిని సరైన దృష్టితో చూడటంలో హైకోర్టు తప్పులో కాలేసింది. పునః సమీక్ష విచారణ పరిధిలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వు నిలువలేనిది మరియు కొట్టివేయబడినది.

ప్రమథ నాథ్ తాలుక్దార్ & ఇంకొకరు వర్సెస్ సరోజ్ రంజన్ సర్కార్ ఎ.ఐ.ఆర్. 1962 ఎస్.సి. 876; జితేందర్ సింగ్ మరియు ఇతరులు వర్సెస్ రంజిత్ కౌర్ ఎ.ఐ.ఆర్. 2001 ఎస్.సి. 784; మహేష్ చంద్ వర్సెస్ బి.జనార్ధన్ రెడ్డి మరియు ఇంకొకరు (2003) 1 ఎస్.సి.సి. 734; హీరాలాల్ & ఇతరులు వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రము & ఇతరులు ఎ.ఐ.ఆర్. 2009 ఎస్.సి. 2380 లపై ఆధారపడినవి.

సూచించబడిన కేసులు :

ఎ.ఐ.ఆర్. 1962 ఎస్.సి. 876 ఆధారపడినది పేరా 23

ఎ.ఐ.ఆర్. 2001 ఎస్.సి. 784 ఆధారపడినది పేరా 24

(2003) ఎస్.సి.సి. 734 ఆధారపడినది పేరా 25

ఎ.ఐ.ఆర్. 2009 ఎస్.సి. 2380 ఆధారపడినది పేరా 26

**క్రిమినల్ అప్పీలు విచారణ పరిధి:** క్రిమినల్ అప్పీలు నెం.203/2010.

క్రిమినల్ రివిజన్ 552/2000 లో చండీఘడ్ లోని పంజాబ్ & హర్యానా యొక్క 05.02.2009 నాటి తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

ఎ.ఎం.సింఘ్వి, యు.యు.లలిత్, జయంత్ మోహన్, రాహుల్ ప్రతాప్ ('Coac' కోసం) దరఖాస్తుదారుల కోసం.

ఖుర్షీద్ అహ్మద్, మెహతాబ్ అహ్మద్, అఫ్తాబ్ అలీఖాన్ ప్రతివాదుల కోసం.

న్యాయస్థానం యొక్క తీర్పు న్యాయమూర్తి గంగూలీ చే ప్రకటించబడినది:

1. అనుమతి మంజూరు చేయనైనది.

2. క్రిమినల్ రివిజన్ నెం. 552/2000లో తేదీ 05.02.2009 నాడు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలు చేయబడింది.

3. ఈ కోర్టు ముందు దరఖాస్తుదారుల ప్రధాన వాదన ఏమంటే, ఏ హక్కు లేకుండానే, ఇందలి ప్రతివాది, అవే వాస్తవాలపై పదేపదే ఫిర్యాదు చేశాడని, మరియు చట్ట స్థితిని మరియు వాస్తవాలను తగిన విధంగా పరిగణనలోకి తీసుకోకుండా, ప్రతివాది రివిజన్ పిటిషన్ను ఆమోదించింది మరియు తీవ్రంగా న్యాయ వైఫల్యం కలిగించింది.

4. వాస్తవాంశాలు ఏమిటంటే, 10.06.1992 నాడు లేదా అటుఇటుగా నుహ్ లోని జుడిషియల్ మెజిస్ట్రేటు, మొదటి తరగతి కోర్టులో ప్రతివాది ఫిర్యాదు దాఖలు చేశారు. ఫరీదాబాద్ లో స్వంత ఇల్లు స్వాధీనంలో గల దరఖాస్తుదారులు ప్రతివాదిని పరిచయం చేసుకొని క్రమంగా అతని నమ్మకాన్ని పొందారని ఆ ఫిర్యాదులో ఆరోపించబడింది. ప్రతివాది నిరక్షరాస్యుడు, అమాయకుడు, పేద, గ్రామీణ నేపథ్యం గలవాడు. దరఖాస్తుదారుల తరపున, వారి కొరకు మహ్మద్ పూర్ గ్రామంలో కొన్ని స్థలాలు కొనుటకు ప్రేరేపించబడినట్లు ఆరోపించారు. ఆ విధంగా మహ్మద్ పూర్ గ్రామంలో సుమారు 60 ఎకరాలు ఉండే వివిధ భాగాల అమ్మకపు ఒప్పందంలో ప్రతివాది చేరాడు.

5. దరఖాస్తుదారులు మరియు ప్రతివాదిల ఉమ్మడి పేర్లపై వివిధ అమ్మకపు ఒప్పందాలు అమలు మరియు నమోదు చేయబడినట్లుగా ప్రతివాదికి అభిప్రాయం కలిగించారని కూడా ఆ ఫిర్యాదులో ఆరోపించబడినది.

6. మహ్మద్ పూర్ గ్రామం, నుహ్ లోని స్థలాలు దరఖాస్తుదారులు మరియు ప్రతివాది ఉమ్మడి పేర్ల మీద బదిలీ చేయబడతాయని హామీ ఇచ్చి, ఆ అమ్మకపు ఒప్పందాలపై అతని వేలుముద్రలు తీసుకున్నట్లు కూడా ఆరోపించబడినది.

7. ఫిర్యాదు ప్రకారం దరఖాస్తుదారులచే ప్రతివాది మోసం చేయబడ్డాడు మరియు ప్రతివాది ఈ విషయం గ్రహించినప్పుడు, అతను చిత్త రంజన్ పార్క్ పోలీసు స్టేషన్ లో 28.06.1991న ఫిర్యాదు చేశాడు. కానీ, ఈ విషయం అంతా తమ పరిధికి అవతల జరిగిందని, ఇతర కారణాలతో ఏ విధమగు చర్యను తీసుకోలేదు.

8. ఫిర్యాదులోని తర్వాతి విషయమేమంటే, ప్రతివాది స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలనుకున్నప్పటికీ, వారు ఏదేని చర్యను తీసుకోవడంలో విఫలమైనందున, ఐ.పి.సి. సెక్షన్లు 420/120B/426 ల క్రింద నేరాలకు మేజిస్ట్రేటు ముందు ఫిర్యాదు చేశారు.

9. ఆ ఫిర్యాదును, నుహ్ లోని మొదటి తరగతి జుడిషియన్ మేజిస్ట్రేటు స్వీకరించారు. వాస్తవాలు మరియు చట్టపరమగు స్థితిని సవివరంగా విశ్లేషించి, 13.01.1994 నాడు మొదటి తరగతి జుడిషియల్ మేజిస్ట్రేటు, క్రింది విధంగా ముగింపుకు వచ్చారు:

"ఆ విధంగా ఆరోపణలపై మరింతగా శోధించకుండా, ఫిర్యాదులోని కథంతా మోసాల పుట్ట మరియు తక్షణం వదలి వేయదగినది. అందువల్ల ఐ.పి.సి.సెక్షన్ 420 క్రింద ఫిర్యాదు కొట్టివేయబడినది, అలాగే సహనిందితుడు నెం.1 రికార్డు స్వాధీనపరచాలి. "

10. మేజిస్ట్రేటు ఉత్తర్వులను సవాలు చేస్తూ, పంజాబ్ & హర్యానా హైకోర్టు ముందు ప్రతివాదిచే రివిజన్ పిటిషన్ దాఖలు చేయబడినది. తేదీ 12.02.1996 నాటి ఉత్తర్వుల ద్వారా ఆ రివిజన్ పిటిషన్ కూడా కొట్టివేయబడినది మరియు ఆ పిటిషన్ కొట్టివేస్తూ హైకోర్టు క్రింది విధంగా గమనించి నమోదు చేసింది.

"ట్రయల్ కోర్టు తీర్పును పరిశీలించి మరియు కక్షిదారుల న్యాయవాదులను విన్న తర్వాత, ఇది కల్పించుకునే కేసు కాదని నా అభిప్రాయం. కొట్టివేయబడినది."

11. హైకోర్టు నిర్ణయం సవాలు చేయబడలేదు మరియు సమాప్తమయింది. అవే ఆరోపణలు గల ఒక సివిల్ దావాను కూడా ప్రతివాది దాఖలు చేసినది గమనించదగినది. నెం.599/92 గా ఉన్న ఆ సివిల్ దావా, గైర్హజరీ కారణంగా, విజ్ఞుడైన సివిల్ జడ్జ్, జూనియర్ డివిజన్, నుహ్ చే కొట్టివేయబడినది.

12. దావా కొట్టివేసిన ఆ ఉత్తర్వును సవాలు చేయుటకు ఏ ప్రయత్నం చేయనందున అది తుది ఉత్తర్వు అయింది.

13. ఈ మధ్యలో, దరఖాస్తుదార్లు, శాశ్వత నిషేధపు ఉత్తర్వులు మరియు ఇతర ఉపశమనాల కోసం ప్రతివాదికి వ్యతిరేకంగా పలుదావాలు వేశారు, అందులో కొన్ని కంపెనీలు దాఖలు చేసినవి. ఈ దాఖలకు క్రింది సంఖ్యలు ఇవ్వబడినవి:

(i) సుమన్ మాలిక్, భర్త బాల్ కిషన్/ ఉస్మాన్ అబ్దుల్ రహీమ్ & హనీఫ్ వర్సెస్ ఫఖ్రు, తండ్రి ఖేర్ ఖాన్ మరియు రహీమ్ బక్స్ తండ్రి శ్రీ కహో ఖాన్ లతో పాటు మెస్సర్స్ ఎస్.పి.ఎం.ఎల్. ఇండియాలి. దాఖలు చేసిన దావా నెం.241/89.

(ii) మెస్సర్స్ ఎస్.పి.ఎం.ఎల్. ఇండియాలి. మరియు ఇతరులు వర్సెస్ ఫఖ్రు & ఇతరులు, దావా నెం.242/89, తేదీ 28.11.1989.

(iii) పూనమ్ చంద్ సేథి మరియు ఇతరులు వర్సెస్ ఫఖ్రు మరియు ఇతరులు, దావా నెం.243/89.

(iv) మెస్సర్స్ ఎస్.పి.ఎం.ఎల్. ఇండియా లిమిటెడ్ వర్సెస్ ఫఖ్రు మరియు ఇతరులు, దావా నెం.244/89.

14. దాఖలైన అన్ని దావాలలో, ప్రతివాదికి వ్యతిరేకంగా సాధారణమైన ప్రశ్న కలిగి ఉన్నందున సమాంతరంగా విన్నారు.

15. మొత్తం నాలుగు దావాలు ఖర్చులతో సహా గెలిచారు మరియు ప్రతివాదులతో సహ ఎదుటివారు, చట్టం నిర్దేశాల ప్రకారం తప్ప దరఖాస్తుదారులను దావాలోని స్థలం నుంచి తొలగించకుండా నిరోధించబడ్డారు. తుది తీర్పు జారీకి ముందు సివిల్ కోర్టు క్రింది నిర్ణయానికి వచ్చింది:

"దరఖాస్తుదారులు ముందుంచిన మౌఖిక మరియు పత్రసహిత సాక్ష్యాల ద్వారా, ఉస్మాన్, హనీఫ్ మరియు అబ్దుల్ రహీమ్ లు దావాలోని స్థలం లీజుకు తీసుకున్న సాగు దారులుగా స్వాధీనంలో ఉన్నారు మరియు దరఖాస్తుదారులు ఆ స్థలాలను అసలు యజమానుల నుండి కొనుగోలు చేశారని రుజువైంది. ప్రతివాది–1 తనంత తానే దావాలోని స్థలం తన స్వాధీనంలో లేదని తెలిపాడు. ప్రతివాది–2 ఇప్పటికే దరఖాస్తుదారుల హక్కును అంగీకరించాడు. అందువల్ల, అభ్యర్థించిన విధంగా, దరఖాస్తుదారులు శాశ్వత నిషేధపు ఉత్తర్వులకు అర్హులని నిర్ణయించబడింది. అందువల్ల, ఈ అంశము దరఖాస్తుదారులకు అనుకూలంగా మరియు ప్రతివాదులకు వ్యతిరేకంగా నిర్ణయించబడినది."

16. పైన పేర్కొన్న ఆ డిక్రీ 27.10.1197న జారీ అయింది మరియు ప్రతివాదులచే వ్యతిరేకించబడలేదు అందువల్ల తుది తీర్పు అయింది.

17. సివిల్ దావాలు 24.10.1997న డిక్రీ అయిన ఒక నెల తర్వాత 25.11.1997న సమాంతరంగా అవే వాస్తవాలపై ప్రతివాది జుడిషియల్ మేజిస్ట్రేటు కోర్టులో మరొక ఫిర్యాదు దాఖలు చేశారు. వాస్తవానికి, తదుపరి ఫిర్యాదులోని పేరాలు 4,6,7 మరియు 9 లు మునుపటి దానితో కొట్టిచ్చినట్లు కనపడే సారూప్యత గలవి. రెండవ ఫిర్యాదులో మొదటి ఫిర్యాదు దాఖలు చేసిన వాస్తవం, అది కొట్టివేయబడినది పూర్తిగా దాచి ఉంచారు.

18. ఆ ఫిర్యాదుపై దరఖాస్తుదారులు 1 మరియు 2 లను పిలుచుటకు మేజిస్ట్రేటు ఉత్తర్వులిచ్చారు. తమను పిలిచే ఉత్తర్వులకు సవాలు చేస్తూ దరఖాస్తుదారులు, అడిషనల్ సెషన్స్ జడ్జ్, గుర్గావ్ కోర్టులో క్రిమినల్ రివిజన్ దాఖలు చేశారు మరియు అడిషనల్ సెషన్స్ జడ్జ్, గుర్గావ్ ఆ రివిజన్ ఆమోదించారు మరియు 09.07.1999 నాటి ఉత్తర్వుల ద్వారా వారిని పిలిపించిన (summoning) ఉత్తర్వులను తొలగించారు. ఆ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రతివాది క్రిమినల్ రివిజన్ 2000 నాటి నెం. 552 దాఖలు చేశారు మరియు అదనపు సెషన్స్ న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వులను తిరిగదోడింది మరియు తమ అంశాలన్నీ అక్కడ లేవనెత్తుటకు అప్పీలుదారలకు స్వేచ్ఛనిస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 245 ప్రకారం ఉత్తర్వును పునః సమీక్ష కోసం ట్రయల్ కోర్టు ముందు హాజరు కావాలని అప్పీలుదారులను ఆదేశించింది.

19. ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దరఖాస్తుదారులు ఈ కోర్టు ముందు ప్రత్యేక అనుమతి పిటిషన్ దాఖలు చేయగా దానిలో అనుమతి మంజూరు చేయబడినది మరియు క్రిమినల్ అప్పీలు నెం.371/04 ఇవ్వబడినది.

20. సంబంధిత అంశాలపై సానుకూలంగా గమనించిన వాటిని నమోదు చేయుటకు పేర్కొన్న క్రిమినల్ అప్పీలును ఈ కోర్టు హైకోర్టుకు త్రిప్పి పంపింది. ఈ అంశాన్ని త్రిప్పి పంపునప్పుడు, ఈ కోర్టుచే నిర్దేశింబడిన శాసనము దృష్టిలో ఉంచుకొని సమన్లు జారీ చేయుటకు ఆదేశించు ఉత్తర్వు యొక్క చట్టబద్ధత గురించి హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఈ కోర్టు భావించింది. పైన తెలిపిన క్రిమినల్ అప్పీలులో తేదీ 15.10.04 నాటి ఉత్తర్వుల ద్వారా ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాలు సరిగ్గా క్రింది విధంగా ఉన్నాయి.

"ఈ కోర్టు నిర్దేశించిన శాసనమును దృష్టిలో ఉంచుకొని చర్యలకు ఆదేశిస్తూ జారీ చేసిన ఉత్తర్వు యొక్క చట్టబద్ధత గురించి హైకోర్టు పరిగణనలోకి తీసుకోనందున, సంబంధిత అంశాలపై గమనించిన సానుకూలతను నమోదు చేయుటకు ఈ అంశాన్ని హైకోర్టుకు త్రిప్పి పంపడం సరైనదని మేము భావిస్తున్నాము."

21. ఈ అంశాలన్ని హైకోర్టుకు త్రిప్పి పంపిన తర్వాత, హైకోర్టు ఆక్షేపిత ఉత్తర్వు జారీ చేసి, అందులో నిర్ణయించినదేమంటే, అప్పీలుదార్లు పిలువబడిన తేదీ 09.01.99 నాటి మేజిస్ట్రేటు ఉత్తర్వు పునరుద్ధరించబడినది మరియు దరఖాస్తుదారులు విచారణను ఎదుర్కోవాలని చెప్పింది.

22. ఈ వాస్తవాల నేపథ్యంలో, ఈ కోర్టుచే నిర్ణయింపబడుటకు జనించిన ప్రశ్న, ఫిర్యాదు కొట్టివేసిన ఉత్తర్వు చివరిదైన తర్వాత, మొదటి ఫిర్యాదు దాఖలు చేసినట్లు లేదా అది కొట్టివేయబడిన వాస్తవం చెప్పకుండా, రమారమి పోలిన అవే వాస్తవాలపై ఆ ఫిర్యాదుదారు మరొక ఫిర్యాదు దాఖలు చేయవచ్చునా అనేది.

23. ప్రమథ నాథ్ తాలుక్దార్ మరియు ఇంకొకరు వర్సెస్ సరోజ్ రంజన్ సర్కార్ (ఎ.ఐ.ఆర్. 1962 ఎస్.సి. 876) కేసులో, రమారమి పోలిన ప్రశ్న పరిగణించుటకు ఈ కోర్టు ముందుకు వచ్చింది. ప్రమథ నాథ్ (ముందు పేర్కొన్న) లో మెజారిటీ తీర్పు న్యాయమూర్తి కపూర్ చే ప్రకటించబడింది. గౌరవ న్యాయమూర్తి నిర్ణయమేంటే, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సంక్షిప్తత కోసం 'కోడ్') లోని సెక్షన్ 203 క్రింద కొట్టివేసిన ఒక ఉత్తర్వు, అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదు అనుమతించుటకు అడ్డుకాదు, కానీ అరుదైన సందర్భాలలో మాత్రమే దానిని అనుమతించాలి. అరుదైన సందర్భాలను ఈ కోర్టు ఇలా వివరించింది. (ఎ) పూర్తి రికార్డు లేకుండా ఇదివరకటి ఉత్తర్వు జారీ చేసినప్పుడు, లేదా (బి) ఫిర్యాదు స్వభావాన్ని తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు (సి) లేదా జారీ చేయబడిన ఉత్తర్వు అర్థం లేనిది, అన్యాయమైనది లేదా మూర్ఖమైనది లేదా (డి) తగినంత శ్రద్ధ చూపినా గత విచారణలో రికార్డులోకి తేని కొత్త వాస్తవాలు, కావచ్చు. ఒక ఫిర్యాదులో కేసును పూర్తిగా పరిశీలించి నిర్ణయం ప్రకటించిన తరువాత, ఫిర్యాదును మళ్ళీ విచారించాలని కోరే అవకాశం ఫిర్యాదుదారుకు ఇవ్వడం న్యాయ ప్రయోజనాల రీత్యా ఆమోదనీయం కాదని ఈ కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. ఈ కోర్టు యొక్క మెజారిటీ తీర్పులో  పేరా 50లో భావించినదేమంటే, కొత్త వాస్తవాలు లేదా సాక్ష్యం తగినంత శ్రద్ధ తీసుకున్నప్పటికీ, రికార్డులోకి తేలేనిదై ఉండాలన్నది. తన వద్ద ఉన్న కొంత సాక్ష్యాన్ని మేజిస్ట్రేటు ముందుంచి, ఒకవేళ ఫిర్యాదు కొట్టివేస్తే, మరికొంత సాక్ష్యాన్ని సమర్పించడాన్ని అనుమతించడం స్థిరపడిన శాసనము కాదని ఈ కోర్టు చాలా స్పష్టంగా నిర్ణయించింది. ఈ కోర్టు ప్రకారం, సరైన న్యాయ దృష్టిలో అటువంటివి ఆమోదం కాదన్నది. (పేరా 50, పేజీ 899)

24. జితేందర్ సింగ్ మరియు ఇతరులు వర్సెస్ రంజిత్ కౌర్ (ఎ.ఐ.ఆర్. 2001 ఎస్.సి. 784) లో ఈ ప్రశ్న మరోసారి ఈ కోర్టు పరిశీలనకు వచ్చింది. అక్కడ కూడా ప్రమథ్ నాథ్ (పైన పేర్కొన్నది) కేసు నిర్ణయంపై ఆధారపడి, ఈ కోర్టు తేల్చిందేమంటే, మొదటి ఫిర్యాదులో ఉన్నటువంటి ఆరోపణలతోనే

రెండవ ఫిర్యాదు దాఖలు చేయడాన్ని నిరోధించే నిబంధన ఏదీ కోడ్ లో లేదా ఏ ఇతర చట్టంలోనూ లేదు. కానీ, ఈ కోర్టు చేర్చిందేమంటే కోడ్ లోని సెక్షన్ 202 క్రింద ఒక మేజిస్ట్రేటు ఫిర్యాదు యోగ్యతలపై విచారణ జరిపి కొట్టివేస్తే, 'అరుదైన పరిస్థితులు' ఉంటేనే తప్ప అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదుదారును చేయరాదన్నది. ఒకవేళ మొదటి ఫిర్యాదు కొట్టివేత, దాని యోగ్యతలపై కాకుండా ఫిర్యాదుదారుని పొరపాటు వల్ల అయితే, అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదు దాఖలుకు అది అవరోధం కాదు. అయినప్పటికీ, కోడ్ లోని సెక్షన్ 203 క్రింద ఆ కొట్టివేయుట యోగ్యతలపై అయితే, ఆ పరిస్థితి వేరుగా ఉంటుంది. అలా చెపుతూ, ప్రమథ నాథ్ (పైన పేర్కొన్నది) లో ఆ వైరుధ్యాన్ని ఈ కోర్టు పరిష్కరించిందని విజ్ఞుడైన న్యాయమూర్తి తేల్చారు మరియు ప్రమథ నాథ్ (పైన పేర్కొన్నది) యొక్క పేరా 48 లో న్యాయమూర్తి శ్రీ కపూర్ గమనించిన దానిని ఉటంకించారు:–

"..... క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 203 క్రింద కొట్టివేస్తూ చేసిన ఉత్తర్వు ఉన్నప్పటికీ, అవే వాస్తవాలపై రెండవ ఫిర్యాదును స్వీకరించడానికి నిరోధం కాదు, కానీ 'అరుదైన పరిస్థితులలో' మాత్రమే అది స్వీకరించాలి ఉదా. పూర్తి రికార్డు లేకుండా ఇదివరకటి ఉత్తర్వు జారీ చేసినప్పుడు, లేదా ఫిర్యాదు స్వభావాన్ని తప్పుగా అర్థం చేసుకున్నప్పుడు లేదా జారీ చేయబడిన ఉత్తర్వు అర్థం లేనిది, అన్యాయమైనది లేదా మూర్ఖమైనది లేదా తగినంత శ్రద్ధ చూపినా గత విచారణలో రికార్డులోకి తేని కొత్త వాస్తవాలు, కావచ్చు. ఒక వ్యక్తి యొక్క కేసును పూర్తిగా పరిగణనలోకి తీసుకొని ఫిర్యాదుదారునికి వ్యతిరేకంగా నిర్ణయం జరిగిన తర్వాత, అతను లేదా మరే ఇతర వ్యక్తి అయినా, తన ఫిర్యాదు విచారించబడుటకు అవకాశం ఇవ్వడం న్యాయ ప్రయోజనాల రీత్యా అని చెప్పలేము...."

25. మహేశ్ చంద్ వర్సెస్ బి.జనార్ధన రెడ్డి మరియు ఇంకొకరు (2003) 1 ఎస్.సి.సి. 734, లో మళ్ళీ, ఈ కోర్టు యొక్క ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆ రిపోర్టులోని పేజీ 740 లో పేరా 19 లోని సంశయాన్ని పరిగణనలోకి తీసుకున్నది. ఈ కోర్టు న్యాయమూర్తులు నిర్ణయించినదేమంటే, ఏ కారణాలు తెలుపకుండా ముందటి ఫిర్యాదు కొట్టివేసినప్పుడు, అవే వాస్తవాలతో రెండవ ఫిర్యాదు దాఖలు చేయడాన్ని పూర్తిగా నిరోధించేది, లేదా చట్టపరమగు నిషేధం ఏదీలేదు. కోడ్ యొక్క సెక్షన్ 204 క్రింద ఒక నేరాన్ని మేసిస్ట్రేటు తీసుకోవచ్చు మరియు కొనసాగించుటకు తగు ఆధారాలుంటే ప్రాసెస్ చేయవచ్చు. మహేష్ చంద్ (పైన పేర్కొన్నది) లో ఈ కోర్టు ప్రమథ నాథ్ (పైన పేర్కొన్నది) లోని దామాషాపై ఆధారపడ్డది మరియు ఒకవేళ మొదటి ఫిర్యాదు కొట్టివేయబడితే అరుదైన పరిస్థితులలో మాత్రమే రెండవ ఫిర్యాదు స్వీకరించవచ్చునన్నది మరియు ఆ తరువాత ప్రమథ నాథ్ (పైన పేర్కొన్నది) లో ఎత్తిచూపిన అరుదైన పరిస్థితులను పునరుద్ఘాటించారు.

26. అందువల్ల, ప్రమథ నాథ్ (పైన పేర్కొన్న) లోని దామాషా ఇప్పటికీ ఉందని ఈ కోర్టు నిర్ణయించింది. అదే సూత్రాన్ని హీరాలాల్ & ఇతరులు వర్సెస్ యు.పి.రాష్ట్రం & ఇతరులు– ఎ.ఐ.ఆర్. 2009 ఎస్.సి. 2380 లో మరొకసారి పునరుద్ఘాటించబడింది. ఆ తీర్పు పేరా 14 లో, పైన చర్చించిన మహేష్ చంద్ (పైన పేర్కొన్నది) లోని దామాషాను ఈ కోర్టు స్పష్టంగా ఉటంకించింది.

27. పైన పేర్కొన్న సూత్రాలు పాటింపుగా మరియు 1962 నుంచి ఈ విషయం ఉంది మరియు పలుమార్లు ఈ కోర్టుచే పాటించబడినందున, ఈ కేసులో రెండవ ఫిర్యాదులో వాస్తవాలు యోగ్యతలపై కొట్టివేయబడిన మొదటి ఫిర్యాదులో లేవనెత్తిన వాటిలో రమారమి పోలిన వాస్తవాలు. అందువల్ల రెండవ ఫిర్యాదు అనుమతించదగినది కాదు. రెండు ఫిర్యాదుల మూలసారం ఒక్కటేనని ఈ కోర్టు గమనించింది. మొదటి ఫిర్యాదులో చెప్పని, గణనీయంగా నూతనమైనది ఏదీ రెండవ ఫిర్యాదులో తెలుపలేదు. రెండవ ఫిర్యాదులోని వాస్తవాలు, తగినంత శ్రద్ధ పెట్టినప్పటికీ మొదటి ఫిర్యాదులో లేవని చెప్పుటకు ఏ కేసు లేదు. వాస్తవానికి, రెండు ఫిర్యాదులలోని వాస్తవాలు రమారమి ఒక్క తీరుకే అయినప్పుడు అటువంటి కేసు చేయలేరు. అందువల్ల, ప్రమథ నాథ్ (పైన పేర్కొన్న) లో వివరించబడిన అరుదైన సందర్భాలలో, రెండవ ఫిర్యాదు కవర్ కాలేదు. ఆ దృష్ట్యా, కేసు వాస్తవాల నేపథ్యంలో, రెండవ ఫిర్యాదు ఆమోదనీయం కాదు.

28. దురదృష్టవశాత్తు, ప్రతివాది రివిజన్ పిటిషన్ ను అనుమతించేటప్పుడు హైకోర్టు దాని సరైన దృక్పథంలో చట్టపరమైన స్థితిని ప్రశంసించడంలో తప్పు చేసింది. రివిజన్ పరిధిలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కొనసాగించలేము మరియు కొట్టివేయబడినది

29. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

అప్పీలు అనుమతించబడింది.

★★★